# మంజీరా నీటివసతి కల్పిస్తాం

**బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



బహదూర్‌పల్లిలోని ప్రణీత్ ఫ్లోరా అపార్ట్‌మెంట్‌లో పర్యటిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, జూన్ 1: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలోని ప్రణీత్‌ఫ్లోరా అపార్ట్ మెంట్‌లో మౌలిక వసతులను కల్పిస్తూ అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. ప్రణీత్ ఫ్లోరాలో ఎమ్మెల్యే వివేకానంద్ ఆదివారం అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీవాసులు చుట్టూ అటవీప్రాంతం ఉండడంతో మురుగునీరు, వ్యర్థాలు పోలేని పరిస్థితి నెలకొందని అధికారులతో మాట్లాడి ఎస్టీపీ సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. బహదూర్‌పల్లి నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డంతా పంపులు తిరిగి ఉండడం, వీధిలైట్లు లేకపోవడంతో వాహనాలు అధికవేగంతో రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. ప్రణీత్‌ఫ్లోరాకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని త్వరలోనే మంజీరా నీటి సరఫరా కల్పిస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించుకుంటూ మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మధు మేకల, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్‌మెంట్ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారమే లక్ష్యం.. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిత్యం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. నియోజకవర్గంలోని వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, ప్రజలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు అందజేశారు.

- సూరారం డివిజన్ లక్ష్మీనగర్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్డు వసతులను కల్పించాలని కోరుతూ కాలనీ వాసులు ఎమ్మెల్యే వివేకానంద్ కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వారాల శేషు, మురళీ కృష్ణ, కృష్ణ, ధర్మ రాజు, గణేశ్, రాం శివ ఉన్నారు.

- సూరారం డివిజన్ శ్రీకృష్ణానగర్ కాలనీవాసులు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు డి. శివా గుప్తా, ప్రధాన కార్యదర్శి జగదీప్ సింగ్, కోశాధికారి అభిలాష్, కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, శంకర్ గౌడ్, రమణ ఉన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు తనకు నేరుగా తెలియడం వల్ల స్పందించగలుగుతున్నానీ, తన ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచి ఉంటాయని, సేవే తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన గాజుల రామారం డివిజన్, ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంక్షేమ సంఘం ప్రతినిధులు.

### ఎమ్మెల్యేను కలిసిన ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

గాజుల రామారం డివిజన్ ఆదర్శ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి విషయంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ఐకమత్యంగా ఉండి మిగతా కాలనీలకు ఆదర్శవంతంగా నిలువాలన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.






# బసవేశ్వరుడు.. గొప్ప తత్వవేత్త



మహాత్మా బసవేశ్వరుడు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, జూన్ 1 : ' బహుజన హితాయ .. బహుజన సుఖాయ ' సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్, జీడిమెట్ల ఫాక్స్ సాగర్ కట్టకింద ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేశ్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మన్నె రాజు, ఫాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు పోతే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, దుర్గారావు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, బలరాం రెడ్డి, శ్రీనివాస్ రాజు, ఇస్మాయిల్, దుబాయ్ శ్రీను, సంఘం గౌరవాధ్యక్షులు శెట్టి ప్రకాశ్, కోలుకుండ బస్వరాజ్, ఎస్. వీరశెట్టి, అధ్యక్షులు నాగరాజు గౌడ, కోశాధికారి అమరనాథ్, కార్యదర్శి రుద్రకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. బసవ రాజు, సభ్యులు శరణ్, అవుటి రమేశ్, సోమశేఖర్ గౌడ్, ప్రభులింగం, బస్వరాజు, శంకర్, ఎం.మల్లేశం, కుల బాంధవులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ధ్యేయం



కార్మిక నాయకుడు నాగరాజును సన్మానిస్తున్న కార్మికులు

జీడిమెట్ల : కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని సాయినార్ లేబరేటరీ కంపెనీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో సాయినార్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఆరో అగ్రిమెంట్ చేసుకున్నారు. మూడేండ్లకుగాను రూ.16వేల అగ్రిమెంట్ చేసినందుకు.. ఆదివారం కంపెనీ కార్మికులు యూనియన్ అధ్యక్షుడు నాగరాజును చింతల్, వాణినగర్‌లోని నాగరాజు నివాసంలో కలిసి గజమాలతో సన్మానించారు. నాగరాజు మాట్లాడుతూ.. కంపెనీలో ఆరు అగ్రిమెంట్లు చేసే వరకు అధ్యక్షుడిగా కొనసాగించినందుకు కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఏ కంపెనీలో చేయనంత బ్రహ్మాండమైన అగ్రిమెంట్ చేసినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులందరూ కలిసికట్టుగా ముందుకెళ్లితే మంచి అగ్రిమెంట్లు చేస్తానని హామీ ఇచ్చారు.



## విద్యార్థినికి అభినందన

జగద్గిరిగుట్ట : పేదరికంలోఉన్నా.. ప్రతిభ చూపడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. జగద్గిరిగుట్టకు చెందిన అమూల్య నియోజకవర్గ స్థాయిలో పదోతరగతిలో రెండవస్థానం సాధించింది. ఈ మేరకు ఆదివారం ఆమెకు స్థానిక నాయకులు, నిర్వాహకులు వెండి పతకాన్ని బహూకరించారు.సాయి విద్యానికేతన్ చైర్మన్ ఆంజనేయులు, శక్తి జ్యూవెలర్స్ యజమాని వీరేందర్ సింగ్, బీఆర్ఎస్ నాయకుడు జైహింద్ అమూల్యను సన్మానించారు. భవిష్యత్‌లో మరింత అద్భుతంగా రాణించి, అందరికీ ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు.

## సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటా..



6వ ఫేజ్‌లో సీనియర్ సిటిజన్స్‌తో కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 1: సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటానని, వారికి సేవ చేయడం మహాభాగ్యమని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ సీనియర్ సిటిజన్ భవనంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు సొంత నిధులతో మరమ్మతులు చేసి మౌలిక వసతులు కల్పించారు. ఆదివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కార్పొరేటర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో శ్రీరామ్, ప్రసాద్ ఫణి, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## తలనొప్పిగా రేషన్ సరుకుల పంపిణీ

అంబర్‌పేట : పౌరసరఫరాల శాఖ అంబర్ పేట సర్కిల్ పరిధిలో అమలు చేస్తున్న మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ తలనొప్పిగా మారింది. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, కేంద్రం ఆదేశాల మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్నబియ్యాన్ని అందజేయడానికి పౌరసరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. రేషన్ షాపుల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్‌తో పాటు పంచదార, గోధుమలు పంపిణీ చేస్తున్నారు. ఆదివారం నుంచి పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. డీలర్లు కార్డు దారుడికి సంబంధించి మూడు సార్లు వేలిముద్రలు తీసుకోవాల్సి వస్తుంది. ఒక కార్డుదారుడికి రేషన్ ఇవ్వడానికి 20 నిమిషాల సమయం తీసుకుంటుంది. సాఫ్ట్ వేర్ సమస్యను పరిష్కరించడంతో పాటు బ్లూ టూత్ మిషన్ విషయంలో సడలింపు ఇవ్వాలని, ఒక కుటుంబానికి చెందిన బియ్యం ఒకేసారి పంపిణీ చేసే విధంగా వెసులుబాటు కల్పించాలని డీలర్లు కోరుతున్నారు.

### రేపు గో రక్షణ కోసం వీహెచ్‌పీ చలో ఓల్డ్ సిటీ

సుల్తాన్‌బజార్ : గోవుల రక్షణ కోసం ఈ నెల 2న చలో ఓల్డ్ సిటీ – ఆపరేషన్ గోమాత అనే పేరుతో కార్యక్రమం చేపడుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, గోరక్ష విభాగం రాష్ట్ర సహ ప్రముఖ్ రమేశ్, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గో అక్రమ రవాణా విషయంలో కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించడం లేదని ఆరోపించారు.

### ప్రజా పాలనలో.. ఇన్‌చార్జ్‌లే దిక్కు

ఉప్పల్ : కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న ప్రజాపాలన ప్రజలకు అందడం లేదు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో పూర్తిస్థాయి అధికారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శానిటేషన్ విభాగం డీఈ చందన ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఉప్పల్ సర్కిల్లో ప్రాజెక్టు ఆఫీసర్ ఇన్‌చార్జితోనే కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీపీగా ఇన్‌చార్జి ఉండగా, టీపీఎస్‌కు మరొక సర్కిల్ కేటాయించారు. కీలక విభాగాల్లో ఇన్‌చార్జులు ఉండడంతో ప్రజలకు అందుబాటులో లేక ఇబ్బందిగా మారింది. ఈ సర్కిల్‌తో పాటు మరో ప్రాంతంలో కూడా పోస్టింగ్ ఉండడంతో రెండు ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తున్నది.

# మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి



ఘటనా వివరాలు అడిగి తెలుసుకుంటున్న బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

బాలానగర్, జూన్ 1 : వైద్యులు, సిబ్బంది కారణంగా ప్రసవానంతరం తల్లీబిడ్డలు మృతి చెందడంపై బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఆదివారం బాలానగర్ పీహెచ్‌సీని సందర్శించి ఘటనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తల్లీబిడ్డలు మృతి చెందడం బాధాకరమన్నారు. సరైన సదుపాయాలు లేకపోవడం సరైన మందులు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి అక్కడ నెలకొన్నదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం పీహెచ్‌సీలలో మందుల కొరతను నివారించడంలో విఫలమైందని విమర్శించారు. బాలానగర్‌లో ప్రసవానికి వచ్చిన గర్భిణీ అరుణ మృతి చెందడం స్థానికులను కలిచి వేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తల్లి, బిడ్డల మృతికి కారణమైన వైద్యులు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## వేసవిలో శిక్షణ ఇవ్వడం అభినందనీయం



బాలానగర్ : భగత్‌సింగ్ పార్కులో 45 రోజులు నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. ముగింపు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ హాజరయ్యారు. శిక్షణ పొందిన యువతకు కార్పొరేటర్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పిల్లలు వేసవి సెలవులను వృథా చేయకుండా కరాటే శిక్షణ శిబిరంలో పాల్గొని కరాటే అభ్యసించడం మంచి పరిణామన్నారు. కోచ్ దుర్గారావు, శిక్షణ పూర్తి చేసుకున్న యువతను కార్పొరేటర్ అభినందించారు.

# ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం



**రామంతాపూర్, జూన్ 1**: ఉప్పల్ మినీ శిల్పారామం ఆదివారం శ్రీ దత్త సంగీత నృత్య కళాశాల గురువు దుర్గ భవాని శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మహాగణపతిమ్, బ్రహ్మాంజలి, అదిగో అల్లదిగో, తిల్లాన, చేరి యశోదకు, కృష్ణ శబ్దం, హిందోళ తిల్లాన, చక్కని తల్లికి, గరుడగమనా, కృష్ణ కృష్ణ, కొలువైఉన్నడే, ఒకపరి కొకపరి, వచ్చెను అలమేలుమంగా, తరంగం,మొదలైన అంశాలను తపస్వి, కావ్య, సాన్విక, సిరి, చందన, లక్ష్మి సహస్ర , ఆరాధ్య సాయి కీర్తన, లక్ష్మి మేఘన, వల్లి తదితరులు ప్రదర్శించి ఆహుతులను మెప్పించారు.

## చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ

**కీసర, జూన్1:** కీసరగుట్ట వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఆదివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. కీసరగుట్ట కమాన్ వద్ద పోలీసులు 24 గంటల పాటు అక్కడనే ఉండి యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలం నుంచి కీసర మీదుగా హైదరాబాద్ నగరానికి వచ్చే వాహనాలను, కీసర నుంచి యాదాద్రి ప్రాంతాలకు వెళ్లే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. రాచకొండ పరిధిలోని కీసర, జవహర్‌నగర్, కుషాయిగూడ తదితర ప్రాంతాలకు చెందిన పోలీసులు షిఫ్ట్‌లో చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 1: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి.

టమాట 15, వంకాయ 25, బెండకాయ 45, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 55, క్యాబేజి 15, ఫ్రెంచ్ బీన్స్ 115, క్యారెట్ 37, కాలీఫ్లవర్ 23, దొండ 20, చిక్కుడు 75, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 19, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సోరకాయ 12, పొట్లకాయ 18, కందగడ్డ 55, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 23, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ 9 నుంచి 11, చామగడ్డ 32, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9:30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడేది ' కామ్రేడ్‌లే '

జవహర్‌నగర్ : కార్మికుల హక్కుల కోసం పోరాడేది కామ్రేడ్‌లేనని, బూర్జువ పార్టీలు నాయకత్వం కోసం కార్మికులను తమవైపు తిప్పుకుని అధికారంలోకి రాగానే పట్టించుకోకపోవడం ఆనవాయితీగా మారిందని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేశ్ దుయ్యబట్టారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సాయిబాబా కమాన్ ఆటో యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో ఆదివారం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ హాజరై మాట్లాడుతూ.. కార్పొరేట్ కబంధ హస్తాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, లేబర్ కోడ్‌లను ఎత్తివేస్తూ కార్మికుల నోట్లో విషం పోసినట్టు ప్రభుత్వాలు చేస్తున్నాయని, సీపీఐ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందన్నారు. సీపీఐ జెండాను ఎగురవేసి సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఆటో, హమాలీ కార్మికులు ఏఐటీయూసీలో చేరి సంఘం బలోపేతానికి సహకరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నిమ్మల నర్సింహ, కృష్ణమూర్తి, దర్శనం యాదగిరి, స్వరూప, సహదేవ్, బాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.